క్లుప్తంగా

నీటి ఎద్దడి గ్రామాలపై ప్రత్యేక దృష్టి

వీరఘట్టం: రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని మండలంలో నీటి ఎద్దడి గ్రామాలను గుర్తించాలని శుక్రవారం కొత్తగా విధుల్లో చేరిన ఎంపీడీఓ కె.సాల్మన్‌రాజు సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ.సిబ్బందితో స్థానిక కార్యాలయంలో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండేలా చూడాలని తెలిపారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో మెరుగైన సేవలు



రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి కమలనాథ్

పాలకొండ: గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు ఫ్యామిలీ డాక్టర్‌తో అందజేస్తున్నామని అన్నవరం పీహెచ్‌సీ వైద్యాధికారి కమలనాథ్ అన్నారు. మండలంలోని కొండాపురం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గ్రామాల్లో ఉన్న రోగులను తనిఖీ చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక రోగులకు వైద్య సేవలు అందించారు. ఎంఎల్‌హెచ్‌పీ దేవి, ఏఎన్‌ఎం కుమారి, సిబ్బంది సేవలు అందించారు.

దోమల నివారణపై గ్రామాల్లో అవగాహన



కత్తులకవిటిలో డ్రమ్ములో ఉన్న నిల్వ నీటిని పారబోయిస్తున్న అధికారులు

వీరఘట్టం: దోమల నివారణపై శుక్రవారం కత్తులకవిటి, రేగులపాడు గ్రామాల్లో అధికారులు డ్రై డే నిర్వహించారు. దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి ముంగిట ఉన్న డ్రమ్ములు, టబ్బులు, బకెట్లులో వాడుకలో లేని నీటిని పారబోయించారు. వాడుక లేని నీటి వల్ల దోమల వృద్ధి చెందుతాయని ఏఎంఓ సూర్యనారాయణ సూచించారు. దోమల వల్ల వచ్చే ప్రాణాంతక వ్యాధుల గూర్చి వివరించారు.

ఎమ్మెల్యే పరామర్శ



మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కళావతి

భామిని: మండలంలోని అత్తికొత్తూరుకు చెందిన కొండగొర్రి ఎండమ్మ(82) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎండమ్మ మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఆ పార్టీ నాయకులు ఎరుకుమజ్జి పాపినాయుడు, భూపతి కిరణ్ బనిశెట్టి సోమేష్ ఉన్నారు.

ఎంపీడీఓగా పైడితల్లి



పాలకొండ రూరల్: మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా పైడితల్లి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా గరుగుబిల్లి మండలం నుంచి ఈమె పాలకొండ వచ్చారు. స్థానిక ఎంపీఈఓ డొండ త్రినాధులు కార్యాలయ పరిపాలనా అధికారి(ఏఓ)గా ఇక్కడే విధులు నిర్వహించనున్నారు. మండలపరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీవో)గా శుక్రవారం పైడితల్లి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల చోటుచేసుకున్న సాధారణ బదిలీల్లో భాగంగా గరుగుబిల్లి మండలం నుండి ఈమె పాలకొండ వచ్చారు. స్థానిక ఎంపీడీవో డొంక త్రినాధులు కార్యాలయం పరిపాలనా అధికారి(ఏవో)గా ఇక్కడే విధులు నిర్వహించనున్నారు.

వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత



మృతుని భార్యకు రూ.10 వేలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వీరఘట్టం: స్థానిక బీసీ కాలనీలోని కుమ్మరివీధికి చెందిన పెనుగుర్తి గురువులు గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. స్పందించిన అధికారులు వైఎస్సార్ బీమా కింద తక్షణ సాయం రూ.10వేలు మంజూరు చేశారు. ఈ మొత్తాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు శంభాన శ్రీనివాసరావు, కడగల రమణ మృతుని భార్య భవానీకి శుక్రవారం అందజేశారు.

మనసున్న మారాజు మన జగనన్న



మెగా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కళావతి



మహిళలకు సీఎం జగన్ చేసిన మేలును వివరిస్తున్న ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి

- పాలకొండ ఎమ్మెల్యే కళావతి
- నాలుగో విడత ఆసరా చెక్కుల పంపిణీ

సీతంపేట: మనసున్న మారాజు మన జగనన్న, విశ్వసనీయతకు నిలువెత్తు రూపం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. స్థానిక ఐటీడీఏ గ్రీన్‌ఫీల్డ్ స్టేడియం ఆవరణలో 4వ విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 925 స్వయం సహాయక సంఘాల గ్రూపుల్లో ఉన్న 10,503ల మంది లబ్ధిదారుల ఖాతాలకు రూ.21.32 కోట్లు అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాల వలే ఇది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు రుణాలు మాఫీ చేస్తామని, రుణాలు కట్టొద్దని పిలుపునిచ్చి తరువాత మోసం చేసిన పరిస్థితుల్లో మహిళలు ఆ రుణాలు కట్టలేక చివరకు వడ్డీ కూడా చెల్లించలేక, రుణభారం తడిసి మోపెడై దయనీయమైన పరిస్థితుల్లోకి నెట్టబడ్డారన్నారు. ఫలితంగా మహిళా సంఘాలు ఆర్థికంగా చిన్నాభిన్నమయ్యాయన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత బ్యాంకు రుణాలను మాఫీ చేసి ఆదుకున్నారన్నారు. 2016లో రద్దయిన సున్నా వడ్డీ పథకాన్ని మళ్లీ పునరుద్ధరించారన్నారు. అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, చేయూత, సున్నా వడ్డీ, కాపునేస్తం, కళ్యాణమస్తు, ఇళ్ల పట్టాలు, అక్కచెల్లెమ్మల పేరుతోనే ఇస్తున్నారన్నారు. మన గిరిజన ప్రాంతాల్లో కొండపోడు పట్టాలు ఇవ్వడంతో రైతు భరోసా కూడా ఇస్తున్నారన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా అన్నిరకాల సేవలను అందించిన ఘనత మన ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. మరోసారి జగనన్నను ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. అనంతరం మహిళా లబ్ధిదారులకు మెగా చెక్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.ఆదినారాయణ, వైకేపీ ఏపీడీ వెంకటరమణ, ఎంఎంఎస్ అధ్యక్షురాలు సరోజిని, ఎంపీడీఓ కె.గీతాంజలి, ఏపీఎంలు విజయకుమారి, సూరమ్మ, వైస్ ఎంపీపీ కె.సరస్వతి, జెడ్పీటీసీ ఎస్.లక్ష్మి, ఏఎంసీ చైర్మన్ హెచ్.మోహన్ రావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎస్.లక్ష్మి, సర్పంచ్‌లు వెంకునాయుడు, ఆదిలక్ష్మి, తిరుపతిరావు, ప్రదాని, ఎంపీటీసీలు ఎస్.చంద్రశేఖర్, జి.కోటేశ్వర రావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుమిత్రా రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం స్వయం సహాయక సంఘాల మహిళలకు నాలుగు విడతల్లో పూర్తి రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకం నిర్వహించారు. జైజగన్, జైజై జగన్ అంటూ నినాదాలు చేశారు.

మహిళలకు అండగా జగనన్న



పాలకొండ: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కళావతి

పాలకొండ: వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మహిళలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉన్నారని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. నగర పంచాయతీకి సంబంధించి నాలుగో విడత వైఎస్సార్ ఆసరా చెక్కులను శుక్రవారం సాయంత్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వీరు మాట్లాడుతూ జగన్‌మోహనరెడ్డి పాదయాత్రలో మహిళా సంఘాల దీన పరిస్థితిని గుర్తించి వారికి అండగా ఉండేందుకు పలు పథకాలను చేపట్టారని తెలిపారు. నవరత్నాల పేరుతో చేపట్టిన పథకాలు మహిళలకు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు దోహదపడుతున్నాయని తెలిపారు. పాలకొండ పట్టణంలో నాలుగు విడతలుగా రూ.17.84 కోట్లు అందిచడం జరిగిందని, ఒక్క నాల్గో విడతలోనే రూ.4.46 కోట్లు అందించిన ఘనత ముఖ్యమంత్రిదని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మెప్మా పీడీ సుధాకర్, కమిషనర్ సర్వేశ్వరరావు, వైస్ చైర్మన్ రౌతు హనుమంతురావు, వైఎస్సార్‌సీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడు వెలమల మన్మథరావు, కౌన్సిలర్లు కడగల రమణ, దుప్పాడ పాపినాయుడు, తుమ్మగుంట శంకరరావు, నీలాపు శ్రీనివాసరావు, కిల్లారి మోహన్, కొరికాన గంగునాయుడు, పాలవలస దవళేశ్వరరావు పాల్గొన్నారు.

జగనన్న ఆర్థిక భరోసా కల్పించారు..



మేం క్రాంతి గ్రూపు మహిళా సంఘాన్ని నడిపిస్తున్నాం. 10 మంది సభ్యులకు నాలుగు విడతల్లో వైఎస్సార్ ఆసరా రూ.లక్షా 26 వేలు నగదు మా బ్యాంకు ఖాతాల్లో జమ అయింది. ఈ నిధులతో కొండచీపుర్లు తయారు చేసే యంత్రం, పసుపు గ్రేడింగ్ చేసే మెషిన్‌ను కొనుగోలు చేసుకుని వాటి ద్వారా ఉపాధి పొందుతున్నాం. జగనన్న పుణ్యమా అని మా కాళ్లమీద మేం నిలబడ్డాం.
– సవర జయమ్మ, జగ్గదుగూడ, సీతంపేట మండలం

ఉత్తమ ఫలితాలే లక్ష్యం

పాలకొండ: ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా అధ్యాపకులకు సూచనలు అందించామని ఇంటర్మీడియెట్ పరీక్షల ప్రత్యేకాధికారి శివ్వాల తవిటినాయుడు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల కళాశాలల్లో జరుగుతున్న నైతికత, మానవీయ విలువల పరీక్ష సందర్భంగా ఆయన కళాశాలలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో అన్ని రకాల వసతులు కల్పించడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. నాడు – నేడు కార్యక్రమంలో జిల్లాలోని పలు కళాశాలలు రూపురేఖలు మారాయని వివరించారు. శిక్షణ కలిగిన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని, విద్యార్థులకు మంచి తర్ఫీదు అందించి మంచి ఫలితాలు సాధించడం కోసం పని చేస్తున్నామని తెలిపారు.

నేరడి బీలో బంగారమ్మ తల్లి ఉత్సవాలు

భామిని: మండలంలోని నేరడి-బీలో వెలసిన గ్రామదేవత బంగారమ్మ తల్లి ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ముందుగా మేళతాళాలతో గ్రామ పొలిమేర దేవతలకు చల్లదనం చేశారు. అనంతరం బంగారమ్మ మందిరం వద్ద ప్రత్యేక పూజలు చేసి గ్రామదేవత పాదాలను భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా తరలించి గ్రామ దేవతా సంబరాల మందిరంలో ప్రతిష్ఠించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంపీడీఓగా కిశోర్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

భామిని: ఎంపీడీఓగా కె.కిశోర్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. విజయనగరం జిల్లా గజపతినగరం మండలం ఎంపీడీఓగా పని చేసి బదిలీపై ఆయన ఇక్కడకు వచ్చారు. ఆయనను ఈఓపీఆర్‌డీ కృష్ణారావు, ఎస్‌ఏ శిరీష, జేఏ సోమేశ్వరరావు అభినందించారు.

రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

జియ్యమ్మవలస: మండలంలోని చినతోలుమండ, అర్నాడ ప్రాంతాల రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి శుక్రవారం భూమిపూజ చేశారు. చినతోలుమండలో రూ.1.32 కోట్లతో 2.9 కిలోమీటర్ల రోడ్డు, అర్నాడలో రూ.70 లక్షల వ్యయంతో 1.5 కిలోమీటర్ల రోడ్డు నిర్మించనున్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న సంక్షేమ పాలన ఇంకా కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లోనూ మళ్లీ వైఎస్సార్ సీపీనే గెలిపించుకోవాలని కోరారు. సీఎం జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు కూడా ఉత్సాహంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు, పార్టీ మండల కన్వీనర్ మూడడ్ల గౌరీశంకరరావు, జెడ్పీటీసీ శశికళ పాల్గొన్నారు.



చినతోలుమండ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి, పక్కనే వైఎస్సార్‌సీపీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు పరీక్షిత్ రాజు

ప్రభుత్వ కళాశాలలో చేరండి

గుమ్మలక్ష్మీపురం: ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్థులంతా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని ప్రిన్సిపాల్ టి.శ్రీవరం కోరారు. ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు మండలంలోని భద్రగిరి ఏపీటీడబ్ల్యూఆర్ బాలురు, బాలికల జూనియర్ కళాశాలలను ఆమె శుక్రవారం సందర్శించి, అక్కడి ఇంటర్మీడియట్ రెండో ఏడాది చదువుతున్న విద్యార్థులతో కాసేపు మాట్లాడి, ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను వివరించారు. అలాగే కళాశాలలో అందుబాటులో ఉండే కోర్సులపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కలిగేలా ప్రత్యేకమైన కోర్సులు, కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆమె వెంట వైస్ ప్రిన్సిపాల్ డి.రామయ్య, అధ్యాపకులు టి.సత్యారావు, శ్రీవాణి, చిన్నారావు ఉన్నారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీవరం

పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

జియ్యమ్మవలస: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని ఏటీడబ్ల్యూవో కె.చంద్రబాబు సూచించారు. శుక్రవారం మండలంలోని వనజ గిరిజన సంక్షేమ వసతిగృహాన్ని ఆయన సందర్శించి, విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలు, కళాశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై, పలు సూచనలు, సలహాలు చేశారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధనకు 60 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుని, దాని ప్రకారం పనిచేయాలని తెలిపారు. చదువులో వెనకబడిన విద్యార్థుల విద్యాప్రగతికి కృషి చేయాలన్నారు. వివిధ ప్రశ్నల ద్వారా విద్యార్థుల విద్యాసామర్థ్యాలు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ రవిప్రసాద్ తదితరులు ఉన్నారు.



వివిధ ప్రశ్నల ద్వారా విద్యార్థుల విద్యాసామర్థ్యాలు పరిశీలిస్తున్న ఏటీడబ్ల్యూవో చంద్రబాబు

చురుగ్గా ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లు

వీరఘట్టం: మండల వ్యాప్తంగా ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లు శుక్రవారం చకచకా చేపట్టారు. గతంలో ఇళ్లు లేని పేదలకు జగనన్న హౌసింగ్ స్కీమ్‌లో భాగంగా మండల వ్యాప్తంగా 902 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను ప్రభుత్వం మంజూరు చేసింది. గతంలో అధికారులు వీరికి పట్టాలు ఇచ్చారు. ఇప్పుడు ఆ పట్టాలను పక్కాగా రిజిస్ట్రేషన్లు చేయించి లబ్ధిదారులకు అధికారులు అందజేశారు. వీరఘట్టం సచివాలయం-3లో తహసీల్దార్ చందక సత్యనారాయణ, ఈ.ఓ వి.రామచంద్రరావు లబ్ధిదారులచే కేవైసీ చేయించి రిజిస్ట్రేషన్ చేశారు. వారం రోజుల్లో మండలంలోని లబ్ధిదారులందరికీ ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తామని తహసీల్దార్ తెలిపారు.



ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ కోసం ఓ మహిళ నుంచి కేవైసీ కోసం వేలిముద్ర వేయిస్తున్న అధికారులు

ప్రారంభానికి సిద్ధంగా నాలుగు ఆర్బీకేలు

- డీఏఓ డాక్టర్ రాబర్ట్ పాల్

సీతానగరం: జిల్లాలోని రైతులకు మెరుగైన సేవలు క్షేత్రస్థాయిలో అందించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలతో రైతు భరోసా కేంద్రాలకు సొంత భవనాలు సమకూరుస్తున్నామని జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్‌పాల్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన సీతానగరం మండలంలో ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న పెదంకలాం రైతు భరోసా కేంద్రం భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బుధవారం కాశీపేట సచివాలయం పరిధిలో ఉన్న పణుకుపేటలో రైతుభరోసా భవనాన్ని ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రారంభించనున్నట్లు తెలియజేశారు. అలాగే సూరంపేట, నిడగల్లు, పెదంకలాం గ్రామాల్లో రైతు భరోసా కేంద్రం భవనాలు ప్రారంభించడానికి నిర్వాహకులు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ అధికారులు సిద్ధం చేశారని తెలిపారు.

గుచ్చిమి ఆర్బీకేలో పొలంబడి..

మండలంలోని గుచ్చిమి రైతుభరోసా కేంద్రం భవనంలో రైతులకు పొలంబడి కార్యక్రమం ఏఓ ఎస్.అవినాష్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌లో రైతులు పండించిన పంటలను వ్యవసాయ సహాయకులతో ఈ క్రాప్ నమోదు చేయించాలని నిర్ణయించినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



పెదంకలాంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్ పాల్

థియేటర్ యాజమాన్యంపై తహసీల్దార్ ఆగ్రహం

వీరఘట్టం: అధిక ధరలకు సినిమా టికెట్లు విక్రయిస్తున్న వీరఘట్టం బి.యం.ఆర్ థియేటర్ యాజమాన్యంపై తహసీల్దార్ చందక సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్లాసులు వారీగా సినిమా టికెట్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయించాలని కొద్ది రోజుల క్రితం యాజమాన్యానికి సూచించినప్పటికీ తహసీల్దార్ మాటలు లెక్క చేయకుండా ప్రతి టిక్కెటు రూ.100 కు అమ్ముతుండడంతో ఆయన మండిపడ్డారు. శుక్రవారం సాయంత్రం సినిమా హాలుకు వెళ్లి యాజమాన్యంతో మాట్లాడారు. శనివారం నుంచి క్లాసుల వారీగా టిక్కెటు ధరలు విక్రయించాలని, ధరల పట్టిక అందరికీ కనిపించేలా అందుబాటులో ఉంచాలని సూచించారు. నిబంధనలు పాటించకపోతే థియేటర్ సీజ్ చేస్తామని హెచ్చరించారు.

14లోగా ధాన్యం అమ్మకాలు పూర్తి

పాలకొండ రూరల్: ఆర్‌బీకేల ద్వారా ధాన్యం సేకరణకు ఈ నెల 14వ తేదీ వరకు అవకాశం ఉందని గ్రామీణ వ్యవసాయ సహాయకులు అతిమిత్ పాడీ అన్నారు. లుంబూరు ఆర్‌బీకే పరిధిలో రబీ పంటల ఈకేవైసీ కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. వీటిని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యం దాదాపు నగదు చెల్లింపులు జరిగాయన్నారు. ఈ నెల 14లోగా ధాన్యం అందిస్తే సకాలంలో నగదు జమ జరుగుతుందన్నారు. ఆలస్యంగా చేయడం వలన యంత్రాంగం రబీ పనుల్లో పడిపోవటంతో కాలయాపన జరిగే అవకాశం ఉందన్నారు. రైతులు సకాలంలో తమ వద్ద ఉన్న ధాన్యం నిల్వలను ఆర్‌బీకేల ద్వారా అమ్మకాలు వేగవంతం చేయాలన్నారు.

వెతుక్కుంటూ వెళ్లి, పింఛన్ అందజేత

కురుపాం: మండల కేంద్రంలో అరటిపళ్లు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న పాలకొండ రత్నమ్మ వద్దకు వలంటీర్, సచివాలయ సిబ్బంది శుక్రవారం వెళ్లి, పింఛన్ అందజేశారు. జియ్యమ్మవలస మండలం, కన్నపుదొరవలస సచివాలయం పరిధిలోని కన్నపుదొర గ్రామానికి చెందిన ఆమెకు పింఛన్ ఇచ్చేందుకు ఆమె ఇంటికి వెళ్లగా, ఆమె ఇంటి వద్ద లేదు. ఇరుగుపొరుగు వారిని ఆరాతీయగా, అరటిపళ్ల విక్రయానికి కురుపాం వెళ్లిందని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న వలంటీర్ బాలు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సురేష్ మండల కేంద్రంలో ఆమె ఉన్నచోటు వెతుక్కుంటూ వెళ్లి, పింఛన్ అందజేశారు. గతంలో టీడీపీ హయాంలో కన్నా ఇప్పుడు వైఎస్సార్ సీపీ హయాంలోనే ఉన్నచోటుకు పింఛన్ అందుతోందని ఆమె ఆనందం వ్యక్తం చేసింది. సీఎం జగన్‌బాబుకు ధన్యవాదాలు తెలిపింది.



రత్నమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ బాలు, సచివాలయ ఉద్యోగి సురేష్

యువత సన్మార్గంలో నడవాలి

పాలకొండ రూరల్: నేటి యువత సన్మార్గంలో నడవాలని పాలకొండ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎ.విజయ్‌రాజ్‌కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం.శ్యామ్‌బాబు అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి జడ్జి మాట్లాడారు. నవ సమాజ నిర్మాణంలో యువత భూమిక, రాజ్యాంగంలో పొందుపర్చిన చట్టాలపై అవగాహన కల్పించారు. క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను అధిగమించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీపీ విజయలక్ష్మి, ఎస్‌ఐ ఎన్.ప్రశాంత్‌కుమార్, న్యాయవాదుల బార్ అసోషియేషన్ అధ్యక్షుడు జి.సత్యంనాయుడు, న్యాయవాదులు ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జడ్జి విజయ్‌రాజ్‌కుమార్

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి



స్కూల్ బస్సులు, ఆటో డ్రైవర్లకు సూచనలు చేస్తున్న ఎంవీఐ

పాలకొండ రూరల్: వాహన చోదకులు రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ తంగి వేణుగోపాలరావు అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం తన కార్యాలయం వద్ద స్కూల్ బస్సులు, ఆటోలు, ఇతర నాలుగు చక్రాల వాహనాలకు సంబంధించిన డ్రైవర్లకు, హెల్పర్లు, సూపర్‌వైజర్లుకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎంవీఐ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు పాటించాల్సిన జాగ్రత్తలపై వివరించారు. వాహనాల ఫిట్ నెస్, బీమా తప్పనిసరిగా చేయించాలన్నారు. బ్రేక్, లైసెన్సులు లేకుండా బళ్లు నడపటం వలన కలిగే అనర్థాలు, చట్టపరమైన సమస్యలపై అవగాహన కల్పించారు.

రైతులకు పురుగు మందుల పంపిణీ

బలిజిపేట:

రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన పురుగు మందులను పంపిణీ చేస్తామని జిల్లా వ్యవసాయశాఖ అధికారి రాబర్ట్‌పాల్ తెలిపారు. ఈ మేరకు బలిజిపేట మండలంలోని పదమాయవలస రైతుభరోసా కేంద్రంలో జిల్లాలో ప్రప్రథమంగా రైతులకు శుక్రవారం పురుగు మందులను పంపిణీ చేశారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఇంతవరకు ఎరువులు, విత్తనాలను మాత్రమే పంపిణీ చేసేవారని, ఇకపై పురుగు మందులను కూడా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందుకుగాను ఏఏ పురుగుల మందులు అవసరమో ముందుగా రైతులు రైతు భరోసా కేంద్రాలలో వివరాలు తెలియజేసి దానికి తగిన డబ్బులు ముందుగానే చెల్లించాలని సూచించారు. అలా చెల్లించడం వల్ల ఏపీ సీడ్స్‌వారికి ఇండెంట్ పెట్టనున్నట్లు తెలిపారు. దీనిని రైతులు గుర్తించాలని కోరారు. వేపనూనె 300పీపీఎమ్, క్లోరిఫైరిపాస్ 50శాతం ఈసీ మందులను శుక్రవారం సరఫరా చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో వరి, మొక్కజొన్న పంటకు అవసరమైన పురుగు మందులను వాడాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.మోహనరావు, ఏఓ శ్రావణ్, కోరమాండల్ కంపెనీ ఏఎంఆర్‌ఓ మహేష్, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.